RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 206 | శనివారం
జులై 12, 2025 | పేజీలు : 4
వెల : రూ.3-00



**కుంటను తలపిస్తున్న 'దారి'**

2లో..

# సీఎంకు 'బీసీ' లీడర్ల థాంక్స్

- స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లకు సర్కారు నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృష్ణయ్య, సంఘాల నేతల అభినందన

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో



42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్యతో పాటు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘాల ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధిత కుటుంబానికి

# పరిహారం అందజేత

- రూ. 10 లక్షల విలువైన చెక్కు అందించిన కలెక్టర్




**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం కుటుంబానికి మంజూరైన పరిహార చెక్కును కలెక్టర్ శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లాడు. అనారోగ్య కారణాలతో మరణించాడు. వెంకటేశం పని చేసిన కంపెనీ నుంచి పరిహారం రూ. 10, 81,121 చెక్కు వచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశం బార్య ముత్యం పద్మకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెక్కు అందజేశారు.




# మారిన మృతదేహం.. ఆగిన అంతిమ సంస్కారాలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఎంజీఎం మార్చురీలో మృతదేహం మారడంతో రాయపర్తి మండలం మైలారంలో శుక్రవారం జరగాల్సిన అంతిమ సంస్కారాలు ఆగిపోయాయి. గ్రామానికి చెందిన గోక కుమారస్వామి (55) ఈ నెల 9న తొర్రూరులో ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. అక్కడి పోలీసులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.కాగా గురువారం రాత్రి కుమారస్వామి మృతి చెందాడు. పంచనామా, పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు శుక్రవారం కుమారస్వామికి బదులుగా వేరొక మృతదేహం అప్పగించారు. దీంతో దహన సంస్కారాలు ఆగిపోయాయి.


జర్నలిస్టులపై అనుచిత వాక్యాలు చేస్తే

# ఖబడ్దార్ ..!

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**



సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టులపై అనుచిత వాక్యాలు చేసిన వ్యక్తిపై శుక్రవారం ఇల్లంతకుంట మండల జర్నలిస్టులు పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మండల జర్నలిస్టులపై అనుచిత వాక్యలు చేసిన, ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన చట్ట పరంగా చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. అలాగే మండలంలో ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని అన్నారు. అంతే కానీ ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు జర్నలిస్టులపై మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూంకుంట శ్రీనివాస్ రెడ్డి, ఐ.జే.యు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మారుపాక అనిల్, టీ.యు.డబ్ల్యూ.జే మండల అధ్యక్షుడు బొల్లం పర్శరాములు, బట్టు శ్రీనివాస్, సలీమ్, గుర్రాల మోహన్, దొడ్ల దేవేందర్, ఏనుగుల మహేందర్, మామిడి కమలాకర్, దయ్యాల సురేష్, కొయ్యడ రాజయ్య, చేరాల రాజు, జంగిటి శ్రీనివాస్, పైడి రాజు.గుండా రవీందర్, మహేష్, న్యాలం చందు, జక్కుల శ్రీను, నారాయణ, బండారి శ్రీను, ఆంజనేయులు, బాలయ్య, సాయి రెడ్డి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అమాయక ప్రజలే వారి టార్గెట్

- ఖరీదైన, గిఫ్ట్‌లు, లాటరీ పేరుతో టోకరా
- ఆటో డ్రైవర్ నుంచి ఏకంగా..

**వేద న్యూస్, డెస్క్:**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం మన్నెగూడ సమీపంలోని సీత్ల తండాకు చెందిన అంగోతు లచ్చు ఉపాధి కోసం సూర్యాపేటకు పదేళ్ల క్రితం వచ్చాడు. సూర్యాపేటలోని చర్చి కాంపౌండ్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే 19న అమెరికా నుంచి మాట్లాడుతున్నానని చెప్పుకున్న ఓ మహిళ లచ్చు నాయక్‌కు ఫోన్ చేసింది. చర్చికి వెళ్లే అలవాటున్న లచ్చు కుటుంబానికి తమ మిషనరీ తరపున "బహుమానం"

మిగతా 3వ పేజీలో..

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్ష

- 24 మందికి జరిమానాలు

**వేద న్యూస్, వేములవాడ :**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గరికి 3000 రూపాయల జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా

మిగతా 4వ పేజీలో..

# సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం

- రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం - రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**



ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరిమలగిరి నందు జూలై 14 న సి ఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభోత్సవవం చేసే సభ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 100 సంవత్సరాలలో భారతదేశం లోని ఏ రాష్ట్రము చేయని బి సి కులగణన 1.04 లక్షల ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించి విజయవంతం చేశామని ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి, బి సి లకి స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టం తెచ్చామని,జూలై 10 న నిర్వహించిన క్యాబినెట్ సమావేశం లో బి సి లకి 42 శాతం స్థానిక సంస్థ ఎన్నికల్లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రజల కోరిక మేరకు ఎస్ సి వర్గీకరణ చేశామని బి సి కులగణన,ఎస్ సి వర్గీకరణ అనే రెండు క్యాబినెట్ సబ్ కమిటిలకి చైర్మన్ గా నేనే వ్యహరించానని తెలిపారు. జూలై 14 న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని, అదనంగా కుటుంబ సభ్యులని రేషన్ కార్డులలో చేర్చుతున్నామని 13000 కోట్ల రూపాయలు ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకి చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చటం,అర్హులందరికీ రేషన్ కార్డుల ఇవ్వటం అనేవి నాకు చాలా సంతోషం, సంతృప్తిని ఇచ్చాయని ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారత దేశంలోనే లేవని తెలిపారు.గత పాలకులు ఉప ఎన్నికలు

మిగతా 4వ పేజీలో..

# ఘనంగా ఎమ్మెల్యే పల్లా బర్త్ డే

**వేద న్యూస్, వరంగల్/ధర్మసాగర్:**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో సోడశపల్లి వాస్తవ్యుడు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 62 జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ, రైతు సమన్వయ సమితి నాయకుడు రాజేశ్వర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని భగవంతుని ప్రార్థించినట్టు నాయకులు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కేక్, ఫ్రూట్స్ గ్రామస్తులకు నేతలు పంపిణీ చేశారు. మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుడివెనుక దేవేందర్,పల్లా అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం

– హస్తం పార్టీ నాయకులు రేణుక శివకుమార్ గౌడ్

**వేద న్యూస్, జమ్మికుంట:**



కాంగ్రెస్ తోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. బలహీన వర్గాల పక్షాన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆమోదం హర్షనీయం అని అభిప్రాయపడ్డారు. బీసీల సామాజిక న్యాయానికి ఆది నుంచి పోరాడి.. 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్ల ఎన్నికల్లో అమలు అయ్యేలా.. క్యాబినెట్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ముఖ్యపాత్ర పోషించిన బలహీన వర్గాల బలమైన నాయకుడిగా పొన్నం ప్రభాకర్ పేరు చరిత్రలో నిలుస్తుందనీ స్పష్టం చేశారు.

# 13న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన యుద్ధం ఎవరి కోసం అను అంశంపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భాగస్వామ్య పార్టీల నాయకులు పోస్టర్ ను ఆవిష్కరించారు. వరంగల్ నగరంలోని ఈనెల 13న ఎల్బీనగర్ లో ఉన్న అబ్బూస్ ఫంక్షన్ హాల్ లోమధ్యాహ్నం 12 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత దేశాల మధ్య జరిగే యుద్ధాలు ఆ దేశ ప్రజల సమస్యలను సమస్యల పరిష్కారానికి మార్గంగా కనబడలేదని అన్నారు. లక్షలాదిమంది మరణించడం క్షతగాత్రులు కావడం ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నభిన్నం అయ్యాయన్నారు. 1948 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై చేస్తున్న ఊచ కోత ఇందుకునిదర్శనం అన్నారు. అమెరికా దాని మిత్ర పక్షాలు ఆఫ్ఘనిస్తాన్ ఇరాక్ లాంటి దేశాలపై దాడులు చేసి ఆ దేశాల అభివృద్ధిని వంద సంవత్సరాలు వెనక్కు నెట్టి వేశాయని అన్నారు . నేడు రష్యా ఉక్రేయిన్ దేశాల మధ్య యుద్ధం అమెరికా పశ్చిమ దేశాల సృష్టిఅని



ఆసియా ప్రాంతంలో ఆధిపత్యం కోసం ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దేశాలు దాడులు చేస్తున్నాయని ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలకు నష్టకరమని ఆయుధ వ్యాపారం సైనిక ఒప్పందం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా దాని మిత్రదేశాలు పోటీ పడుతున్నాయని ఆయన అన్నారు. ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వినాయక రెడ్డి అధ్యక్షత వహిస్తారని వక్తలుగా టిఎస్డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి శ్రీనివాసరావు, ఇనాం సంస్థ జాతీయ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జే చలపతిరావు, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్, ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, టిఎస్డిఎఫ్ రాష్ట్ర నాయకులు నైనాల గోవర్ధన్ లు ప్రసంగిస్తారని వారు తెలిపారు. ప్రపంచ శాంతిని కాంక్షించే వివిధ వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# రిజర్వేషన్ హామీని అమలు చేయాలి

వేద న్యూస్, హన్మకొండ:



స్థానిక సంస్థల ఎన్నికల ముందే ముదిరాజ్ లకు ఇచ్చిన రిజర్వేషన్ హామీని అమలు చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్ (మెపా) గోనెల విజేందర్ ముదిరాజ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే విస్మరించిందని విమర్శించారు.బీసీలకు రాజకీయ పార్టీలు 42శాతం సీట్లు ఇవ్వడం కాదు.42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని పేర్కొన్నారు.మళ్ళీ బీసీ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తే స్థానిక ఎన్నికల్లో బీసీ లు కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు.బీసీ ప్రజలారా..రాజకీయ పార్టీలు ఏ విధంగా మోసం చేస్తున్నాయో గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.

సిరిసిల్ల, వేములవాడ ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రోడ్ల వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు ప్రాణాలు కోల్పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్లలోని వెంకటాపూర్ జంక్షన్, వేములవాడ నాంపల్లి ఎక్స్ రోడ్, అనుపురం ముస్తాబాద్, తంగళ్ళపల్లి, పెద్దూరు రగుడు జంక్షన్ ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర రోడ్ల లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సమీపంలో గల ఆయుష్మాన్ భారత్ అమలు చేసే ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని అన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలి అనే అంశం ప్రస్తుత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.రోడ్ల వెంబడి ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తోలగించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత



అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో టి జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని,సరుకు రవాణా వాహనాలు, ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ,వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , డీఈవో వినోద్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎంహెచ్వో రజిత మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ఎక్సైజ్ అధికారులు సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం

**వేద న్యూస్, కాజీపేట :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, కాజీపేట పట్టణం 63వ డివిజన్లోని జూబ్లీ మార్కెట్ వడ్డెర కాలనీ లో శుక్రవారం ఇంద్రమ్మ లబ్ధిదారుల ఇంద్రమ్మ ఇల్లుకు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయశ్రీ మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి తమ డివిజన్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆరూరి సాంబయ్య, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ నదునూరి కుమారస్వామి, క్రాంతి, భరద్వాజ్, మహమ్మద్ షబ్బీర్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ముమ్మద్ బిలాల్, సయ్యద్ ఆసిఫ్, పల్లపు నవీన్, నర్సింగ్, శేఖర్, రాకేష్, సమ్మయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళాల సేకరణ

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పద్మశాలి కులస్తుల ఆరాధ్యుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు నడుం బిగించారు. మండల అధ్యక్షుడు వంగరి సాంబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాల సేకరణ చేపట్టారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సెప్టెంబర్ 27న పురస్కరించుకొని విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయనున్నట్లు వారు తెలిపారు. పద్మశాలి కులస్తులందరూ తమ వంతుగా సాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాయంపేట గ్రామ అధ్యక్షుడు బాసని ప్రకాష్,జిల్లా నాయకులు బాలకృష్ణ,

మండల యూత్ అధ్యక్షుడుబాసాని సాయి తేజ,మండల నాయకుడు చిందం రవి, దిడ్డిప్రభాకర్,బూరలక్ష్మీనారాయణ, గొట్టుముక్కల రమేష్, రంగు మహేందర్,సామల బిక్షపతి, తుమ్మ ప్రభాకర్ ,కందగట్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు శిక్షణ

**వేద న్యూస్, శాయంపేట:**




శాయంపేట గ్రామం రైతు వేదిక లో భూపాలపల్లి నియోజక వర్గం (108) లోని హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో ఉన్న 42 పోలింగ్ బూత్ లకు బూత్ లెవల్ ఆఫీసర్స్ తో ముగ్గురు మాస్టర్ ట్రైనర్స్ తో జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగినది అని శాయంపేట తహసిల్దార్ కలువాలా సత్యనారాయణ తెలిపారు.అలాగే బి ఎల్ ఓ లకు ప్రొజెక్టర్ ద్వారా ఫారం 6,7,8 ఫారాలను ఎలా ధృవీక రించాలి అనే విషయాలను శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇట్టి శిక్షణలో మాస్టర్స్ ట్రైనర్ లు తిరుపతి, శ్రీనివాస్, నరేష్,ప్రభావతి , ఏ ఆర్ ఐ రమేష్, బి ఎల్ ఓ ల తో పాటు సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ పోస్టర్ వార్

**వేద న్యూస్,మానకొండూర్ :**

మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోస్టర్ వార్ కొనసాగుతోంది. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచరుల మధ్య పరస్పర ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. 'కామలీలల కవ్వంపల్లి' అంటూ బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో పోస్టు పెడితే.. 'రాసలీలల రసమయి' అంటూ కాంగ్రెస్ నేతలు ఓ పోస్టర్ విడుదల చేశారు. దీనికిపోటీగా బీఆర్ఎస్ నేతలు 'కమీషన్ల నారాయణ' అంటూ మరో పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ వార్ కు ఓ రోడ్డు నిర్మాణం అంశం కారణం కావడం గమనార్హం. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు 21 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మించాలని స్థానికులు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. 2022-23లో గుండ్లపల్లి బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రసమయి బాలకిషన్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం డబుల్ రోడ్డును మంజూరు చేయగా.. గుండ్లపల్లి నుంచి గునుకుల కొండాపూర్ వరకు నిర్మాణం పూర్తయింది. తరువాత బిల్లులు చెల్లించడం లేదంటూ కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. తాజాగా ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలంటూ ఈ నెల 12న ధర్నా చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పర ఆరోపణలు గుప్పించుకుంటున్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**



సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో సీఎం సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్దిదారులకు 7 లక్షల 81,000 రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిఎం ఆర్ ఎఫ్ పధకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట నియోజకవర్గంలో 55 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు 24,70,500 సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. సిఎంఆర్ఎఫ్ పథకం అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కుంటను తలపిస్తున్న 'దారి'

**- బురదమయమైనా.. పట్టించుకునే వారే లేరా? - సంబంధిత అధికారులు పట్టించుకోవాలి:గ్రామస్తులు**

**వేద న్యూస్, హుజూరాబాద్ ప్రతినిధి:**





హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామ ఎస్సీ కాలనీలో దారి ఇక్కట్లపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చినుకు పడితే చాలు చిత్తడే అన్నట్టుగా రోడ్డు పై నీళ్లు నిలుస్తున్నాయని, దాంతో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం దారి కుంటను తలపిస్తున్నదని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని అంటున్నారు. జీపీ సిబ్బంది ఈ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత వానాకాల సీజన్ నేపథ్యంలో మరింత జోరుగా వానలు కురుస్తు రోడ్డు అసలు కనిపించదని, దారి వెంట వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు వస్తాయని అంటున్నారు. దీనికి తోడు సీజనల్ డిసీజెస్ ముప్పు పొంచి ఉందని పేర్కొంటున్నారు. దోమలు, ఇతర కీటకాలు ఇండ్లలోకి వచ్చి.. వాటి ద్వారా వ్యాధులు సోకే ప్రమాదముందని భయపడుతున్నారు. ఈ దారి వెంట నీళ్లు నిలువకుండా బాగు చేసేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్రప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు.. - కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్**

**వేద న్యూస్, హుజూరాబాద్ ప్రతినిధి:**



తెలంగాణ కేబినెట్ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు మద్దతుగా తీర్మానం చేయడాన్ని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ స్వాగతించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబురాలు నిర్వహించారు. ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని చెప్పారు. బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని వెల్లడించారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఇల్లందుకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజలే వారి టార్గెట్

పంపిస్తున్నామని నమ్మబలికింది. కలలో కూడా ఊహించని బహుమతి వస్తుందని తెలవడంతో లచ్చు ఆశలకు రెక్కలొచ్చాయి. బహుమతి వస్తుందని సంబురపడుతుండగానే మరుసటి రోజు, ఢిల్లీ నుంచి మాట్లాడుతున్నామని అమెరికా నుంచి వచ్చిన బహుమానం పొందాలంటే ఎయిర్‌పోర్టులో రూ. 20 వేలు చెల్లించాలని బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను మరో కేటుగాడు ఇచ్చాడు. దీంతో ఇది నిజమేనని నమ్మిన లచ్చు .. ఉన్న కొద్దిపాటి డబ్బును వారి ఖాతాలో వేశాడు. లచ్చు తమ వలలో చిక్కాడని భావించిన సైబర్ గ్యాంగ్ ఆ తర్వాత అసలు నాటకం మొదలైట్టారు. గిఫ్ట్ ప్యాక్‌లో ఏకంగా రూ. కోటి విలువైన డాలర్లు ఉన్నాయని, వాటిని భారత కరెన్సీలోకి మార్చాలంటే రూ. లక్ష ఖర్చవుతుందని చెప్పారు. కోటి రూపాయల విలువైన డాలర్లు వస్తున్నాయనే ఆశతో లచ్చు అప్పు చేసి మరి ఆ లక్ష రూపాయలనూ మోసగాళ్ల ఖాతాలో జమ చేశాడు. కానీ ఇక్కడితో ఆ గ్యాంగ్ ఆగకుండా జూన్ 4న మరోసారి ఫోన్ చేసి గిఫ్ట్ ప్యాక్‌కు ఇన్‌కమ్ ట్యాక్స్, బీమా చెల్లించాలని దీనికి రూ. 3.35 లక్షలు అవుతుందని నమ్మించారు. కోటి డాలర్ల ముందు ఇదెంత అనుకోని ఏమీ ఆలోచించకుండా లచ్చు కుటుంబం సమీప బంధువుల బంగారు నగలను తాకట్టు పెట్టి మరీ ఆ మొత్తాన్ని వారి ఖాతాలో వేశాడు. మొత్తంగా రూ. 4.45 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు.

## గ్రంథాలయ చైర్మన్ పదవి

# వినయ్ భాస్కర్ పెట్టిన భిక్ష..!

**-మైనార్టీ నాయకుడు ఎస్.కే మహమూద్**

**వేద న్యూస్, కాజీపేట :**




హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి తమ నాయ కుడు మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పెట్టిన భిక్ష అని మైనార్టీ నాయకుడు ఎస్.కే మహమూద్ అన్నారు. శుక్రవారం కాజీపేట మీడియా పాయింట్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినయ్ భాస్కర్ దైవదాక్షిన్యాల వల్ల గ్రంథాలయ చైర్మన్ పదవిని హనుమకొండ గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ అనుభవిస్తున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మైనారిటీ పెద్దల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీలో వినయ్ భాస్కర్ సమక్షంలో చేరితే, మైనార్టీ పెద్దల మాటలు విని గ్రంధాలయ చైర్మన్ బాధ్యతలు అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న వినయ్ భాస్కర్, అజీజ్ ఖాన్ కు అప్పగించారని అన్నారు. పార్టీలో ఉన్న వ్యక్తులకు కాకుండా కొత్తగా వచ్చిన అతనికి చైర్మన్ బాధ్యత లు అప్పగించారని అజీజ్ ఖాన్ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి తమ స్థాయిని మించి అనుచిత వ్యాఖ్య లు చేస్తున్నారని అన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎండి షఫీ, ఎండి అఫ్జల్ పాషా, నయీమ్ జుబేర్, మతిన్, పర్వీన్ ఖాన్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి చెంతకు చేరిన బాలిక

**వేద న్యూస్, కాజీపేట :**




కాజీపేట రైల్వే స్టేషన్ నెంబర్ 1 ప్లాట్ ఫామ్ వద్ద ఈ నెల 9వ తేదీన చిదురాల అంజలి అను మహిళ కాజీపేట జిఆర్పి పోలీసులకు ఒంటరిగా కనిపించడంతో వారి తల్లిదండ్రుల వివరాలు తెలియక షెల్టర్ కొరకు సఖి వన్ స్టాప్ సెంటర్ హనుమకొండ అడ్మిన్ కి అప్పగించామని కాజీపేట జిఆర్పి సీఐ తెలిపారు. తదుపరి సఖి వన్ స్టాప్ సెంటర్ వారు ఎంక్వయిరీ చేసి బాలిక తల్లి అయిన చిదురాల స్వరూప భర్త పేరు మొండయ్య(లేట్)61సం, పద్మశాలి, కూలి పని, నివాసం నాచారం గ్రామము మల్హార్ మండలం భూపాలపల్లి జిల్లా అని తెలుసుకొని వారికి సమాచారం అందించడంతో బాలిక తల్లి చిదురాల స్వరూప శుక్రవారం సఖి వన్ స్టాప్ సెంటర్ హనుమకొండ రాగా తప్పిపోయిన బాలిక చిదురాల అంజలిని ఆమె తల్లి అయిన చిదురాల స్వరూపకు జి ఆర్ పి పోలీసులు, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ హనుమకొండ అప్పగించామని కాజీపేట జిఆర్పి సీఐ తెలిపారు.

# ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు


**వేద న్యూస్, చొప్పదండి :**




కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బిజేపి చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆద్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేట్ కటింగ్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ జనహృదయ నేత, పేదల పెన్నిది కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు 20 వేల సైకిల్లను అందించాలన్న గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఘనత కేవలం బండి సంజయ్ కే దక్కిందని వారు అన్నారు. సామాన్య కార్యకర్త నుండి ఆయన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని నేడు మంత్రిగా ఎదిగినా పేద ప్రజలకు ఏది అవసరమో తెలిసిన గొప్ప నాయకుడు ఆయన అని, అలాంటి నాయకుని జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కార్యకర్తలందరం కలిసి చొప్పదండి మున్సిపాలిటిలోని పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లను అందించి, అధికారులకు మరియు సిబ్బందికి సీట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మేనేజర్ ప్రశాంత్, అంజయ్య బిజేపీ నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, సంగ నరేష్, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, అనుకారి సాయికృష్ణ, కోటగిరీ ప్రశాంత్, గంగు సంపత్, మెడిచెలిమి చంద్రయ్య, అర్ధవెల్లి శ్రీనివాస్, సంతోష్ గుప్తా, సిరిపురం గంగారాం, సులువ సంతోష్, స్వర్గం కళ్యాణ్, జాగిరి రాజేందర్, బొడిగే ఆదిత్య, గడ్డం రమేష్, దూస రాజు, రంజిత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వేములపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి రాష్ట్ర అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. సామాన్యులకు అండగా ఉండడమే రేవంత్ సర్కార్ లక్ష్యమని పేర్కొన్నారు.

వేద న్యూస్

శనివారం, జులై12, 2025

## నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పొలిసింగ్ పై దృష్టి సారించాలి

**– ఎస్పీ మహేష్ బీ గితే**

**వేద న్యూస్,కొనరావుపేట :**

కొనరావుపేట పోలీస్ స్టేషన్ అధికారుల,సిబ్బంది పని తీరు భేష్ గా ఉన్నాయని ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విధులు ఉండాలని,నేరాల నియాత్రణయే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తు గ్రామాలను తరచు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఎస్పీ మహేష్ బీ గితే అన్నారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్ ను ఎస్పీ శుక్రవారం తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న కేసులు,కోర్టు కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు వారికి ఉన్న సమస్యలు గురించి అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్,రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది,అధికారులు పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేస్తూ తరచు తనిఖీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్ధాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటిన అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి వాలీబాల్ ఆడిన ఎస్పీ. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం

ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు.సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకి 500 బినస్ ఇచ్చి, మిలర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు.ఖరీఫ్, రబీ సీజనలలో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించిభారతదేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిల్చిందని యాసంగి సీజన్ లో చివరి గింజ వరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అన్నారు. ధాన్యం సేకరణ,సన్న బియ్యం పంపిణి,రేషన్ కార్డులు జారీ లాంటివి ప్రజలకి ఇచ్చి గ్రామీణ రైతులు బాగుండాలని తెలంగాణ సస్యాశ్యామలం అయ్యేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.జూలై 14 న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణి చేసే బహిరంగ సభకి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తుంగతుర్తి నియోజవర్గం బి యన్ ఆర్ లాంటి గొప్ప వీరులు జన్మించిన గడ్డ అని, తెలంగాణ సాయుధ పోరాటం లో భూమి, నీరు కోసం పోరాడిన వీరులెందరో పోరాడినారని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మీ ఏమ్మెల్యే మందుల సామెల్ ప్రతి రోజు రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీ లు, నీటి పారుదల ప్రాజెక్ట్ లు కొరకు నిరంతరం కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని రీతిలో తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం తప్పకుండ ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తదుపరి ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమం కోసం ఎ పథకం చేయలేదని, పేదవారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరు సమన్వయము చేసుకుంటూ ఎవరు ఊహించని విధంగా విజయవంతం చేయాలని సూచించారు.ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బిసిలకి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ జూలై 14 న నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి 9 మండలాలు, 2 మున్సిపాల్టీలు,154 గ్రామ పంచాయతీలనుండి 70,000 మంది తరలివచ్చి సభ ని విజయవంతం చేయాలని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారత దేశం లో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ లో అమలు జరుగుతుందని తెలిపారు. కృష్ణ, గోదావరి జలాలు గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిపిటి ద్వారా వివరించి గత పాలకుల వల్ల తెలంగాణ ప్రజలకి అర్థం అయ్యేలా వివరించారాని అన్నారు. ఆనకట్టలు అనగానే కాటన్ దొర, కే ఎల్ ఆర్ పేర్లు గుర్తు వచ్చినట్టు పెట్టినట్టు ఎత్తి పోతల పథకాలు అనగానే రాబోయే రోజుల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు గుర్తు ఉండేలా నిర్మిస్తున్నారని అన్నారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నాడు దేశ రక్షకుడిగా,తెలంగాణ సంరక్షడిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పని చేస్తున్నాడని ఈ ప్రాంత కన్న బిడ్డగా పేదవారు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని సన్నబియ్యం పంపిణి హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుల తిరుమలగిరి నుండి ప్రారంభిస్తునందుకు మంత్రికి ధన్యవాదములు తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్టీయూతోనే సాధ్యం

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



పీఆర్టీయూ మిర్యాలగూడ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మెంబర్షిప్ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాల(గాంధీ పార్క్)పాఠశాలలో ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల శాఖ అధ్యక్షులు మునగాల రామిరెడ్డి మాట్లాడుతూ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటుంది అని తెలిపారు.అందువలన ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పీఆర్టీయూ యూనియన్ లో సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కోరారు. రాష్ట్రం లో పెద్ద ఉపాధ్యాయ సంఘం తమ సంఘం అని, ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ యువ నాయకుడు శ్రీపాల్ రెడ్డి గెలుపొందారని,వారి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారంలో ముందు ఉంటామని,ప్రతి ఒక్క ఉపాధ్యాయులు తమ సంఘం లో సభ్యత్వం తీసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేశారు.పీఆర్టీయూ మిర్యాలగూడ అర్బన్ ఆధ్వర్యంలో సభ్యత్వాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డ ,షాబూనగర్, నందిపాడు పాఠశాలలో ఉపాధ్యాయుల తో పాటు ప్రాథమిక పాఠశాలలు బంగారుగడ్డ షాభ నగర్, సీతారామపురం,షాబునగర్ ఉర్దూ మీడియం, బంగారుగడ్డ ఉర్దూ మీడియం,రామచంద్ర గూడెం, నందిపాడు, ఎన్ఎస్పి క్యాంపు ఇస్లాంపురం ఉర్దూ మీడియం, గీతా మందిర్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఆర్టియు మెంబర్షిప్ అందివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, కందిమల్ల వెంకట్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అనుముల సైదిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు లక్ష్మి మేడం,జిల్లా బాధ్యులు సైదిరెడ్డి,మచ్చ రఘు,ఫిరోజ్, శ్రీనివాస్,జానయ్య, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి సంజయ్

**– బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు శ్రీకాంత్**

**– ఘనంగా కేంద్ర మంత్రి బండి బర్త్ డే వేడుకలు**

**– ప్రాథమిక పాఠశాల స్టూడెంట్స్‌కు నోట్ బుక్స్ పంపిణీ**

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**



కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు నోట్ బుక్కులు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజల మనిషని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో జనం కోసం పని చేస్తున్నారని వెల్లడించారు. తన బర్త్ డే సందర్భంగా 'మోదీ కానుక' పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను సంజయ్ పంపిణీ చేస్తున్నారని వివరించారు. ప్రజలకు విద్య, వైద్యం విషయమై కేంద్ర మంత్రి సంజయ్ తన వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, మూషిక వెంకటేష్, జనగానికిష్టయ్య, పల్లెపాటి మధుకర్ రావు, చిదురాల వెంకటేష్, మాజీ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు నాంపల్లి మమత, పెరుగు మధు విజేందర్ రెడ్డి, నాంపల్లి అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, బోయినపల్లి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, బిజెపి మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి నాయకత్వంలో " కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్,పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి, బోయినిపల్లి చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణి చేశారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్, ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు. అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రివర్యులుగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు. కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో బండి సంజయ్, అమ్మవారి ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి , భోగోజి గంగాధర్ చారి,రాజూరి కిరణ్, కొండం శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్ , సుంకపాక ప్రభు, జనగాం లక్ష్మణ్ సారంపల్లి రాజు , హనుమంత రెడ్డి, రాచర్ల రాజేశం ,చిలుముల రమేష్ ,నవీన్, కళ్యాణం అనిల్, మధు, విజయేందర్ రెడ్డి, మోడీ నిఖిల్, తిప్పర వేణి శ్రీనివాస్, మినుకుల శ్రీనివాస్ ,చంద్రయ్య, రజినీకాంత్, సాయికుమార్, రామానుజం, సావన్ పెళ్లి అనిల్, నడిగోట్టు శ్రీనివాస్, అఖిల్, భాస్కర్ రెడ్డి, రమేష్ ,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ అందజేత



**వేద న్యూస్, చొప్పదండి:**

రామడుగు మండలం గోపాల్రావుపేట తాజా మాజి సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాం రెడ్డి జన్మదినం సందర్భంగా జెడ్పిహేచ్ఎస్ గోపాల్రావుపేట 6వ తరగతి 28 మంది విద్యార్థులకు షూస్, సాక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యప్రసన్న మాట్లాడుతూ పోయిన సంవత్సరం కరీంనగర్ కలెక్టర్ ఒక మంచి కార్యక్రమం తీసుకొని 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు షూస్ మరియు సాక్స్ అందజేయడం జరిగింది. దీని పలితంగా ఈ సంవత్సరం ఒక్క 6 వ తరగతి విద్యార్థులకు షూస్ లేనందున కలెక్టర్ మంచి పనిని గుర్తు చేసుకుంటూ షూస్ అందజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు అందరూ ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యనేర్చు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వేణుకుమార్, కరీంనగర్ మహిళా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేరెళ్ల కవితా రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక వృద్ధిలో మానవ వనరుల పాత్ర కీలకం

**– ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్**





**వేద న్యూస్, జమ్మికుంట:**

ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల పాత్ర కీలకమని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ పాపులేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రమేశ్ మాట్లాడారు. భారతదేశానికి అపారమైన డెమోగ్రఫిక్ డివిడెండ్(యువత) ఉందని వెల్లడించారు. యువత సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఓ.కుమార్ మాట్లాడుతూ.. జనాభా నియంత్రణలో దేశం సత్ఫలితాలు సాధించిందని చెప్పారు. కార్య క్రమంలో డాక్టర్ కే.గణేశ్, డాక్టర్ కే.రాజేంద్రం, డాక్టర్ మాధవి, సుష్మ, శ్రీనివాస్, శ్యామల, రవి, శ్రీనివాసరెడ్డి, సాయి విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్ష

కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులుకలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073